# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 8 జూన్ 2025 | ■ 8 పేజీలు


■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజ్వరిల్లిన భక్తి ప్రభ..
■ భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు
■ ఈద్గాలు, మసీదుల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
■ ప్రవక్త బోధనలు వినిపించిన మతపెద్దలు
■ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు
■ ప్రత్యేక ప్రార్ధనలతో కిక్కిరిసిన ఈద్గాలు, మసీదులు
■ ప్రార్ధాన మందిరాల వద్ద పోలీసుల బందోబస్తు
■ పండ్లు, పానీయాలు అందజేసిన స్వచ్ఛంద సంస్థలు

........... సమగ్ర వార్తలు, దృశ్యమాలిక లోపలి పేజీల్లో

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శనివారం బక్రీద్ పండగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కొత్త దుస్తులు ధరించి స్థానిక ఈద్గాతో పాటు ఆయా ప్రాంతాల్లోని మసీదులకు చేరుకున్నారు. నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ ప్రాముఖ్యతను ముస్లిం మత పెద్దలు తెలి పారు. ప్రార్థనల అనంతరం ఒకరి కొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని ఈద్గా వద్ద ఈద్ నమాజ్ అనంతరం కాం గ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి తదితరులు ము స్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.





# భక్తి శ్రద్ధలతో బక్రీద్



## పులులు వద్దు - ప్రాణాలే ముద్దు

■ టైగర్ జోన్ పేరిట వెళ్లగొట్టే కుట్ర ■ కన్జర్వేషన్ రిజర్వ్ ప్రకటన వెనక్కి తీసుకోవాలి
■ జీవో 49 రద్దుకు కదం తొక్కిన ఆదివాసీలు ■ జిల్లా కేంద్రంలో ఆదివాసీల భారీ ర్యాలీ
■ కన్జర్వేషన్‌కు వ్యతిరేకంగా ఆదివాసీల ఆందోళన ■ మద్దతు తెలిపిన నాయకులు..

ఆదివాసీల హక్కులను కాలరాసేలా అటవీ ప్రాంతం నుండి వారిని వెళ్లగొట్టేలా పులుల రక్షణ కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 49 రద్దు చేయాలంటూ పులులు వద్దు ప్రాణాలే ముద్దు అనే నినాదంతో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం చేపట్టిన నిరసనకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లాకు చెందిన నాయకులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు.

## ఖైరతాబాద్ గణేశ్ మండపంలో గజ్జలమ్మ

ఖైరతాబాద్ గణేశుడు 71 ఏళ్ల వసంతాలు పురస్కరించుకుని ఈ ఏడాది భక్తులకు శ్రీ విశ్వశాంతి మహాగణపతిగా కొలువుదీరి భక్తులకు దర్శనం ఇవ్వనుంది. విగ్రహ నమూనాను శుక్రవారం నిర్వాహకులు విడుదల చేశారు. గణేశ్ మూడు తలలతో గంభీరంగా నిల్చుని, తలపై ఐదు సర్పాలు, ఎనిమిది చేతులతో కనిపించనుంది. గణేశ్ కుడివైపున మండపంలో శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి, ఎడమవైపున నిర్మల్ జిల్లా కుంటాల వాసుల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ విగ్రహాలు కొలువుదీరనున్నాయి.







## ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవి

■ కేబినెట్ విస్తరణకు లైన్ క్లియర్
■ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
■ రాజ్‌భవన్‌లో కొత్త మంత్రుల ప్రమాణం
■ ఎమ్మెల్యే వివేక్‌కు కేబినెట్‌లో చోటు
■ ప్రేంసాగర్ రావు, వినోద్‌కు దక్కని స్థానం
■ నేడు ప్రమాణ స్వీకారం..
■ చెన్నూర్ నుంచి మూడో వ్యక్తిగా వివేక్

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నుంచి గెలిచిన వారిని మంత్రి పదవులు వరిస్తున్నాయి. గతంలో బోడ జనార్దన్, గడ్డం వినోద్ మంత్రులుగా పనిచేశారు. తాజాగా గడ్డం వివేక్ వెంకటస్వామికి ఛాన్స్ దక్కింది. 1999 నుంచి 2004 వరకు అప్పటి ఎమ్మెల్యే బోడ జనార్దన్ చంద్ర బాబు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. తర్వాత 2004 నుంచి 2009 వరకు ప్రస్తుత బెల్లంపల్లి, ఎమ్మెల్యే నాటి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా వివేక్‌కు కూడా కేబినెట్ బెర్త్ ఖరారైంది. దీంతో చెన్నూర్‌ను మూడోసారి మంత్రి పదవి వరించనుంది.



## ఆడెల్లు మృతదేహం కోసం ఎదురుచూపు

■ తమ్ముడి మృత దేహాన్ని తీసుకు వచ్చేందుకు బీజాపూర్ వెళ్లిన అడెల్లు అన్న
■ గ్రామంలో అడెల్లు అమర్ రహే అంటూ ఫెక్సీలు

## నేడు మృగశిర కార్తె

■ చేపలకు భేల గిరాకీ
■ ఒక్కసారి ధరలు పెంచిన వైనం
■ దండేపల్లిలో చేప మందు పంపిణీ



## కేంద్ర ప్రభుత్వ పథకాలను
# ప్రజలకు వివరించాలి

### బీజేపీ శ్రేణులకు ఎంపీ నగేష్ పిలుపు



**ఆదిలాబాద్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యక్రమంలో 11 ఏళ్ల జిల్లా కార్యశాల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణతో కలిసి ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు నాయకులనుద్దేశించి ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. గతంలో మాజీ ప్రధాని స్వర్గీయ వాజపేయి కాలంలో 2లైన్‌ల జాతీయ రహదారులను, 4 లైన్‌లుగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ పాలనలో గోదావరిఖని, కరీంనగర్ రహదారి, బోరజ్ ఉపాస్ నాల రహదారి, కేంద్రీయ విశ్వవిద్యాలయ భవనాలు, పాస్పోస్ట్ కార్యాలయం, ఇటీవల రైల్వే లైన్, ఎయిర్పోర్ట్ ఏర్పాటు కు అనుమతులు ఇవ్వడం జరిగిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరిస్తే వచ్చే స్థానిక సంస్థల్లో మనం సత్తా చాటగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బ్రహ్మనంద్, జిల్లా, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### డీసీసీ అధ్యక్షుడిని కలిసిన
## కాల్వ ఆలయ పాలకవర్గం

**దిలావర్‌పూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పాలకవర్గం శనివారం డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. చైర్మన్ మహేందర్, ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి శనివారం భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన సూచించారు.

### అర్హత గల ఏజెన్సీల నుండి
## దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ వైద్య విధాన పరిషత్, జిల్లా ప్రధాన పర్యవేక్షణ అధికారి పరిధిలోని లక్షెట్టిపేటలోని సామాజిక ఆసుపత్రిలో మెడికల్ ఎక్విప్మెంట్ సమకూర్చేందుకు డిపిసి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు డా. ఎం. కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు జిల్లా అధికారిక వెబ్ సైట్ https://mancherial.telangana. gov. inలో పొందుపరచడం జరిగిందని, ఆసక్తి, అర్హత గల ఏజెన్సీల ప్రతినిధులు ఈ నెల 13వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-24లో గల జిల్లా ప్రధాన ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రకటనను రద్దు చేసేందుకు, వాయిదా వేసేందుకు కమిటీకి పూర్తి అధికారాలు ఉంటాయన్నారు.

# మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి



**చెన్నూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పేర్కొన్నారు. శనివారం చెన్నూరు పట్ట ణంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు తుమ్మ శ్రీపాల్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ 11 సంవత్సరాల సుపరిపా లన, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సం దర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ ప్రధాని మోదీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. అలాగే చెన్నూరు పట్టణంలో స్థానిక సమస్యలపై పో రాటాలు చేస్తామని తెలిపారు. అనంతరం చెన్నూరు పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్ట ణ ఉపాధ్యక్షురాలుగా జాడి సురేఖ, సత్యనారాయణ, శాంతకుమారి, పట్టణ ప్రధాన కార్యదర్శిగా కా యిత రాజేశ్వర్, కార్యదర్శులుగా రేణుకాదేవి, సుధీర్, వెంకటేష్, నరేష్, కోశాధికారిగా మధుకర్‌లను ఎన్నుకున్నారు. నియామకమైన వారికి నిమాయక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటనర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, మాణిక్, శంకర్, దుర్గ ప్రసాద్, రాజబాపు, శ్రీకాంత్, శ్రావణి, సతీష్, వినోద్‌కుమార్, మహేష్, రమేష్, అభిలాష్ పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరానికి స్పందన



**మంచిర్యాల, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించం సంతోషకరని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు, వైద్య శిబిరం ప్రోగ్రాం ఆర్గనైజర్ మదుసూదన్‌రెడ్డి, ప్రముఖ కంటి వై ద్యులు సిహెచ్. నర్సయ్య పేర్కొన్నారు. శనివారం రెడ్‌క్రాస్ సంస్థ ఆర్‌వీఎం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వా రా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వస్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథిని, ప్రత్యేక వైద్య బృం దాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. 18ఏళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైద్య శిబిరాలను సైతం ప్రజల సౌకర్యార్థం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సంస్థ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి సత్యపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎడ్ల కిషన్, శంకర్‌వర్మ, సత్య నారాయణరెడ్డి, సంతోష్‌కుమార్, హరీశ్, సత్యనారాయణరావు, రెడ్‌క్రాస్ సం స్థ, ఆనంద నిలయం సిబ్బంది పాల్గొన్నారు.



### బడిబాట కార్యక్రమం
## విజయవంతం చేయండి

**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో విద్యాశాఖ ద్వారా అమలు అవుతున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పేర్కొన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ కాలువ తండా గ్రామాల్లో నిర్వహించిన బడిబాడ కార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన చదువు ఉచితంగా నోటు పుస్తకాలు పుస్తకాలు స్కూల్ డ్రెస్సులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రవీణ్ కుమార్ రాజేశ్వర్ లింబాద్రి సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానం అమలు చేయాలి

**శ్రీరాంపూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో పని చేస్తున్న ఎస్టీ ఉద్యోగులకు ఖాళీల భర్తీ, పదోన్నతుల కోసం రోస్టర్ విధానం అమలు చేయాలని సింగరేణి ఎస్టీ చీఫ్ లైజన్ అధికారి కృష్ణయ్య తెలిపారు. రోస్టర్ వెరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ శ్రీరాంపూర్ ఏరియాలో శనివారం పర్యటించింది. జీ ఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రోస్టర్ రిజిస్టర్‌ను పగడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) అరవిందరావు, కమిటీ అధ్యక్షుడు భాస్కర్రావు, జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పంతుల, ఏరియా ఎస్టీ లైజన్ అధికారి గుండేరావు, ఉపాధ్యక్షుడు మోహన్, నాయకులు హుస్సేన్నాయక్, రాజు నాయక్, డీవైపీఎం రాజేశ్వర్రావు పాల్గొన్నారు.




# తప్పిపోయిన బాలికను అప్పగించిన పోలీసులు

**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజులాపూర్ గ్రామంలో ఐదు సంవత్సరాల గుళ్ళే తనుశ్రీ అనే చిన్నారి తప్పిపోయి రోడ్డుపై ఉండగా, వెంటనే స్పందించిన నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆ చిన్నారి తల్లిదండ్రులను పిలిపించి అప్పగించడం జరిగింది. బాలిక రోడ్డుపై ఏడుస్తూ ఉండడంతో ఆనుగులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఇట్టి విషయంలో మానవతా దృక్పథంతో త్వరితగతిన స్పందించిన నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రి, ఏఎస్ఐ బాబారావు, మహిళా కానిస్టేబుల్స్ లక్ష్మీ, పరిమళను జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రశంసించారు.



# రోడ్డు పనులను అడ్డుకున్న అటవీ అధికారులు



తాండూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)
మండలంలోని నర్సాపూర్ గ్రామపంచా యతీలోని బెజ్జాల గ్రామానికి నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులను అటవీ శాఖ బెల్లంపల్లి రేంజర్ పూర్ణచందర్ స్థానిక సిబ్బందితో కలిసి శనివారం అడ్డుకున్నారు. దీంతో గిరిజనులు అటవీ శాఖ అధికారులతో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న సీఐ కుమారస్వామి, ఎస్సై సౌజన్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్రెడ్డి అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. బీటీ రోడ్డు చేపట్టిన భూమి అటవీ శాఖ పరిధిలోకి వస్తుందంటూ ఆ శాఖ అధికారులు పేర్కొంటుండగా, సదరు భూమికి సంబంధించి తమకు రెవెన్యూ పట్టాలు అటవీ హక్కు పత్రాలు ఉన్నాయని గిరిజనులు పేర్కొంటున్నారు. పోలీసులు, నాయకులు కలగజేసుకుని ఇరు వర్గాలతో మాట్లాడారు. అటవీ శాఖ అనుమతులు తీసుకుని పనులు చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే వినోద్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని, రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టేలా చేస్తామని స్థానిక నాయకులు హామీ ఇచ్చారు. అంతకుముందు పోచంపల్లి గ్రామంలో పోడు భూములు సాగు చేసుకుంటున్న వారిని అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. వారం క్రితం ఎమ్మెల్యే వినోద్ ఉన్నతాధికారులతో మాట్లాడారని ఈ విషయంలో అటవీ శాఖ అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టవద్దని నాయకులు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి, నాయకులు సూరం దామోదర్రెడ్డి, కాపర్తి సుభాష్, బానేష్, పర్వత రావు, అమృతరావు, మాణిక్ రావు, భగవంతురావు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పట్టణ కమిటీ నియామకం

మందమర్రి, జూన్ 7 (ప్రభాత సమాచారం)
భారతీయ జనతా పార్టీ పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ తెలిపారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో శనివారం బిజెపి పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఇంచార్జ్ సంజీవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ నూతన కమిటీని నియమించారు. పట్టణ ప్రధాన కార్యదర్శులుగా రంగు శ్రీనివాస్, క్రావుల వినయ్, ఉపాధ్యక్షులుగా శనిగరం శ్రీనివాస్, రాజేందర్, ఒడెలు, తిరుపతి, కోశాధికారి గా సంతోష్, కార్యదర్శులుగా సరోజ, రాజేంద్రప్రసాద్, సత్యం బాబు, పార్వతీ లను నియమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు మోహన్, భూపతిలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వందపడకల ఆస్పత్రిని
## తనిఖీ చేసిన కాయకల్ప బృందం



బెల్లంపల్లి, జూన్ 7 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర కాయకల్ప క్వాలిటీ బృందం శనివారం సందర్శించారు. ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు, పారిశుద్ధ్యం, వైద్యుల పని తీరును పరిశీలించారు. రోగులకు తగిన వసతులు, వైద్య సేవలతో పాటు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు. కాయకల్ప స్టేట్ క్వాలిటీ బృందానికి ఆస్పత్రి సూపరిటెంట్ రవికుమార్, వైద్య సిబ్బంది ఘనంగా స్వాగతం చెప్పారు. కాయకల్ప స్టేట్ క్వాలిటీ బృందం ఆస్పత్రిలో సకల సేవలను పరిశీలించిన పిమ్మట సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాయకల్ప రాష్ట్ర క్వాలిటీ బృందం వైద్యులు కృష్ణ, కవిత ఆస్పత్రి వైద్య సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ గర్మిళ్ల జోనల్ కమిటీ ఎన్నిక

మంచిర్యాల, జూన్ 7 (ప్రభాత సమాచారం)
భారతీయ జనతా పార్టీ మంచిర్యాల నగర కార్పొరేషన్ గర్మిళ్ల జోనల్ కమిటీని పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దగల శిశు మందిర్ పాఠశాలలో మంచిర్యాల పట్టణ ఇంచార్జి ఎనగందుల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గర్మిళ్ల జోన్ కమిటీ అధ్యక్షునిగా అమిరిశెట్టి రాజు కుమార్, జోనల్ ప్రధాన కార్యదర్శులుగా నేరెడు కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణలతో పాటు 35 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఆకుల అశోక్ వర్ధన్, నాగేశ్వరరావు, గద్దం స్వామి రెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి



## బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం

బెల్లంపల్లి, జూన్ 7 (ప్రభాత సమాచారం)
రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఏరియా సేఫ్టీ అధికారి రవీందర్ కార్మికులకు సూచించారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. గనిలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా విధులు ఎలా నిర్వర్తించాలో వారికి సమగ్రంగా వివరించారు. రక్షణ సూత్రాలు ఎలా పాటించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, అధికారులు నాగవర్ధన్, బసవరాజు, పి.రాజు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీయాగం

కుంటాల, జూన్ 7 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు అల్లాల శారద-శ్రీనివాస్ రావు దంపతులు గజ్జలమ్మ ఆలయ ఆవరణలో పుష్కరిణి నిర్మించగా, శనివారం గురుమంచి చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ఘనంగా చండీహోమం నిర్వహించారు. ఉదయం నుంచి గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాంది, రక్షా బంధన, వాస్తు ఆరాధన, ద్వారపూజ, అఖండ దీప స్థాపన, అంకురార్పణ, వాస్తు క్షేత్రపాలక యోగిని నవగ్రహ సర్వతోభద్ర మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, పంచగవ్య పంచామృత నది జల సంప్రోక్షణ, చండీహోమం, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## నేడే మృగశిర కార్తె
### చేపలకు భలే గిరాకీ

ఆదిలాబాద్, జూన్ 7 (ప్రభాత సమాచారం)
మృగశిర కార్తె ఆదివారం నుంచి ప్రారంభమవుతుంది. వాతావరణమంతా చల్లబడింది. మృగశిర కార్తె మొదటి రోజున ప్రజలు చేపలు తినటం ఆనవాయితీగా వస్తుంది. అందుకోసం ప్రజలు చేపలను కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు పరుగులు పెట్టారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం వేళల నుంచి రాత్రి వరకు చేపల విక్రయాలు ముమ్మరంగా కొనసాగాయి. మృగశిర కార్తె రోజున చేపలను తప్పనిసరిగా తినాలనే సంప్రదాయం ఉండడంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా స్థాయికి తగినట్లుగా చేపలను కొనుగోలుచేశారు. మృగశిర కార్తె సందర్భంగా చేపల వ్యాపారులు ముందుగానే చుట్టుపక్కల చెరువుల్లోని చేపలను తెచ్చి నిల్వ చేసుకున్నారు. బొచ్చెలు కిలో రూ.250, రవ్వలు రూ.240, కొర్రమీను రూ.600, బురదమట్టలు 400, పచ్చిరొయ్యలు 600 చొప్పున విక్రయించారు. డిమాండ్ పెరగటంతో చేపల వ్యాపారులు ఎప్పటికప్పుడు ధరలను పెంచి విక్రయాలు జరిపారు. దీంతో ప్రజలు కొంత ఇబ్బందికి గురయ్యారు.

**ఆరోగ్యదాయకం ఇంగువ బెల్లం...**
శారీరక ఆరోగ్యం కోసం ఈ కార్తెలో శాఖాహారులు ఇంగువ, బెల్లం తింటారు. ఈ రెంటిని కలిపి చిన్నచిన్న ముద్దలు చేసి పరిగడుపున తింటారు. ఇంగువకు చలువ చేసే శక్తి, బెల్లానికి జీర్ణం చేసే శక్తి ఉంటుంది. విపరీతమైన ఎండలతో తల్లడిల్లిన జనానికి ఒక్కసారి ఋతువు మారడంతో శరీరంలో తలెత్తే రుగ్మతలు దీన్ని తినడంతో నశిస్తాయని పెద్దలు చెబుతుంటారు.

**ఉచిత చేపమందు పంపిణీ...**
మండల కేంద్రంలో మృగశిర కార్తెప్రవేశాన్ని పురస్కరించుకుని ఉబ్బసం వ్యాధి నివారణకు గ్రామానికి చెందిన రంగసాయి ప్రేమ్రాజ్-భూలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఉచిత చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మందు పంపిణీ కోసం నిర్వహణ కమిటీ శనివారం జీపీ కార్యాలయం వద్ద సమావేశమయ్యారు. చేపమందు కోసం వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని చర్చించారు. వివరాలకు 9866885308, 9440707416, 9640376530, 9908401985 నంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు.

## ఆడెల్లు మృతదేహం కోసం
# కుటుంబ సభ్యుల ఎదురుచూపు

**తమ్ముడి మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు బీజాపూర్ వెళ్లిన అన్న**

ఆదిలాబాద్ ప్రతినిధి, జూన్ 7 (ప్రభాత సమాచారం)
ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్ కౌంటర్లో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందాడు. అయితే మైలారపు అడెల్లు సోదరుడు అయిన మైలారపు సీతారాం తన తమ్ముడి మృతిపై సోషల్ మీడియాలో, వివిధ పత్రికలలో వార్తలు రావడంతో గ్రామస్తుల సహాయంతో తన తమ్ముడు అయిన మైలారపు అడెల్లు మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు ఎన్కౌంటర్ జరిగిన బీజాపూర్ జిల్లాకు కొంతమంది కుటుంబీకులతో శనివారం ఉదయం బీజాపూర్ చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అడెల్లు పుట్టి పెరిగిన స్వగ్రామంలో కుటుంబీకులు, బంధువులు అడెల్లు అమర్ రహే అంటూ ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేశారు. అక్కడి బీజాపూర్లోని పౌర హక్కుల సంఘం నేతల సహకారంతో పోలీస్ అధికారులతో మృతదేహాన్ని అప్పగించాలని చర్చించినట్లు సమాచారం. అక్కడి పోలీస్ అధికారులు పోస్టుమార్టం అనం తరం మైలారపు అడెల్లు మృతదేహాన్ని తమకు అప్పగిస్తే తమ స్వగ్రామమైన పొచ్చెర గ్రామంలో అంత్యక్రియలు జరుపుతామని అన్నారు. అయితే అడెల్లు మృతదేహం కోసం వెళ్లిన వారికి అక్కడి అధికారులు మృతదేహాన్ని అప్పగిస్తారా..? లేదా..? అనే అనుమానాన్ని వ్యక్తపరిచారు. మైలారపు అడెల్లు అంత్యక్రియలు పొచ్చెర గ్రామంలో నిర్వహిస్తారా లేదా అక్కడే నిర్వహిస్తారా అనేది బోథ్ మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా ఎన్కౌంటర్లో చనిపోయిన మైలారపు అడెల్లు చివరి చూపు కోసం గ్రామస్తులు, కుటుంబీకులు ఎదురుచూస్తున్నారు.



# బాసరలో ఉంటూ.. నిజామాబాద్‌లో చోరీలు

## ముగ్గురి అరెస్ట్.. పరారీలో ఒకరు

**ముథోల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

బాసరలో ఇల్లు అద్దెకు తీసుకుని నిజామాబాద్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు వన్టౌన్ ఎస్హెచ్ఓ రఘుపతి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చిలుకలవాడకు చెందిన షేక్ యామీన్ అలియాస్ సమీర్ అలియాస్ గోపి (40), ఆదిలాబాద్ జిల్లా తాటిగూడ రైల్వేస్టేషన్‌కు చెందిన సయ్యద్ ఫరూక్ (22), మహారాష్ట్రకు చెందిన సత్య నిర్మల్ జిల్లా బాసరలో ఇంటిని అద్దెకు తీసుకుని నిజామాబాద్ జిల్లాలో చోరీలకు పాల్పడుతున్నారు. యామీన్, సయ్యద్ ఫరూక్ 20 పైగా



కేసుల్లో జైలుకి వెళ్లి వచ్చారు. శనివారం నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో పార్క్ చేసిన బైక్‌ను దొంగతనం చేసి, అదే బైక్‌పై చోరీ కోసం వెళ్తుండగా పోలీసులు పట్టుకుని విచారించారు. నిందితులు ఎడపల్లి పీఎస్ పరిధిలోని ఓ ఇంటితోపాటు పాన్షాప్, నగరంలోని మూడో టౌన్ పీఎస్ పరిధిలోని తాళం వేసి ఉన్న ఇంట్లో, జక్రాన్ పల్లి పీఎస్ పరిధిలోని బెల్టషాప్, రైళ్లలో తిరుగుతూ సెల్‌ఫోన్‌ల చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నారు. నిందితుల్లో సత్య పరారీలో ఉండగా, పట్టుబడ్డ నిందితుల నుంచి రూ.5 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, ఒక టీవీ, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. నిందితుల నుంచి దొంగ సొత్తును కొన్న హైదరాబాద్‌లోని కొంపెల్లికి చెందిన అరవింద్ ప్రసాద్‌పై కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.



## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందరి బాధ్యత

**రెబ్బెన, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

వినియోగదారులకు నాణ్యమైన బొ గ్గును అందించడం సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరి బాధ్యత అని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం ఏరియా లోని కై రిగూడ ఓసీపీలో బొగ్గు నాణ్యతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించినప్పుడే సంస్థకు గుర్తింపు వస్తుందన్నారు. గనుల్లో నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయడంలో ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్లది కీలక పాత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి శంకర్, ప్రాజెక్టు ఇంజనీరు వీరన్న, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, సేఫ్టీ అధికారి రజనీకుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కళల ఖిల్లా.. నిర్మల్ జిల్లా



**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కవులు, కళాకారులు, చరి త్రకారులకు నిలయంగా మారిందని ప్రముఖ కవి డాక్టర్ కృష్ణంరాజు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్కే కన్వెన్షన్ హాల్లో పాటే మా ప్రాణం సంగీత అకాడమీ, బన్నీ డ్యాన్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు ప్రశంసాపత్రాలు, పతకాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్య క్రమంలో నృత్య శిక్షకురాలు నవ్య, కళాకారుడు చెని కారపు నాగరాజు, నరేశ్, మంజుల, శ్వేత, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ నీట్ ఫౌండేషన్ ప్రవేశ పరీక్షల్లో బెల్లంపల్లి విద్యార్థుల ఎంపిక

**బెల్లంపల్లి, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

ఐఐటీ నీట్ ఫౌండేషన్ ప్రవేశ పరీక్షలలో బెల్లంపల్లి సీఓఈ కి చెందిన 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఆకిడి విజయసాగర్ తెలిపారు. గౌలిదొడ్డి ఐఐటీ ఫౌండేషన్ కోర్సులో డి శోభిత్, డి సిద్ధార్థ, బి సాయి సృజన్, చిలుకూర్ ఐఐటీ కోర్సులో కే నవనీత్, ఉప్పల్ ఐఐటీ ఫౌండేషన్ కోర్సుల్లో డీ అసిత్, ఎం శ్రావణ్, డీ రుతిక్ తేజ, కే కార్తిక్ ఎంపికయ్యారని వివరించారు. ఇబ్రహీంపట్నం ఐఐటీ ఫౌండేషన్ కోర్సులో ఎన్ రుషికేష్, బి ఉషాకిరణ్, డి వరప్రసాద్, ఎం పూనం చందర్ , కే కార్తీక్, పీవీ రాజులు సీట్లు సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని కళాశాలలో లెక్చరర్లు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు మరింత కష్టపడి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు.

## గుడుంబా పట్టివేత

**మందమర్రి, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ఫిల్టర్‌బెడ్ ఏరియాలో గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఫిల్టర్‌బెడ్ ఏరియాలో గుడుంబా అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ ఏఎస్ఐ మల్లేష్‌తో కలిసి ఫిల్టర్ బెడ్ ఏరియాలోని బానోతు కమల అనే మహిళ ఇంటి పరిసరాల్లో తనిఖీలు నిర్వహించగా, సుమారు 6 లీటర్ల గుడుంబా లభ్యమయిందన్నారు.

## ఖైరతాబాద్ గణేశ్ మండపంలో గజ్జలమ్మ

**కుంటాల, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

ఖైరతాబాద్ గణేశుడు 71 ఏళ్ల వసంతాలు పురస్కరించుకుని ఈఏడాది భక్తులకు శ్రీ విశ్వశాంతి మహాగణపతిగా కొలువుదీరి భక్తులకు దర్శనం ఇవ్వనుంది. విగ్రహ నమూనాను శుక్రవారం నిర్వాహకులు విడుదల చేశారు. గణేశ్ మూడు తలలతో గంభీరంగా నిల్చుని, తలపై ఐదు సర్పాలు, ఎనిమిది చేతులతో కనిపించనుంది. గణేశ్ కుడివైపున మండపంలో శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి, ఎడమవైపున కుంటాల ఇలవేల్పు శ్రీ గజ్జలమ్మ విగ్రహాలు కొలువుదీరనున్నాయి. 69 అడుగులు అడుగుల ఖైరతాబాద్ గణేశుడు పక్కన శ్రీగజ్జలమ్మ విగ్రహాన్ని నెలకొల్పడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**ఇచ్చోడ, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని కోకాస్ మన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల దర్గా వద్ద అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం సంచలనంగా మారింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకా రం కోకస్ మన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల దర్గా వద్ద గంగయ్య (50) అను వ్యక్తి గత కొంతకాలంగా దర్గా వద్ద పూజలు నిర్వహిస్తూ ఉండేవారని అప్పుడప్పుడు దర్గా వద్ద నిద్రపోతుండే వాడు అని అక్కడనే పూజలు నిర్వహిస్తుండే వారన్నారు. ఏం జరిగిందో ఏమో తెలియదు. గానీ మృతుని శరీరంపై గాయాలు ఉన్నాయని, ఆ గా యాలు కారణంగా మృతి చెంది ఉన్నట్లు స్థానికులు పే ర్కొంటున్నారు. మృతి చెందిన వ్యక్తికి ఇద్దరు కుమారులు, తండ్రి ఉన్నారని, ఒక కుమారుడు ఉట్నూర్‌లో మరో కుమారుడు ఆదిలాబాద్‌లో ఉంటున్నట్లు గ్రామస్థులు తెలిపారు. దర్గా నిర్వాహకుడు హైమద్‌ను పోలీసులు విచారణ చేపడుతున్నారు. మృతి చెందిన వ్యక్తిని పోస్ట్‌మార్టమ్ నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించినట్లు స్థానికులు పేర్కొన్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**తాండూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా శనివారం బోయపల్లిలో బడిబాట నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించాలని, బడి బయట పిల్లలని గుర్తించి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**రెబ్బెన, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

గుర్తుతెలియని పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దండేపల్లి మండలం కొండపల్లికి చెందిన ముత్యాల వెంకటేశ్ (27) మంచిర్యాలలోని మేదరివాడలో వైన్స్ షాప్‌లో పనిచేస్తున్నాడు. 15 ఏళ్లుగా తిర్యాణిలో అమ్మమ్మ పోశక్క వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో శనివారం ఇంటికి వచ్చి వెంకటేశ్ అప్పటికే మద్యం తాగి ఉన్నాడు. ఈక్రమంలో డబ్బుల విషయమై అమ్మమ్మతో చిన్నపాటి ఘర్షణ జరిగింది. తాగొద్దని ఎంత చెప్పినా వినకపోవడంతో అమ్మమ్మ మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆయన రెబ్బెన మండలంలోని తక్కళ్ల పల్లి బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ కిందకు వచ్చి గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. ఈవిషయాన్ని బంధువులకు ఫోన్ చేసి చెప్పాడు. వారు అక్కడికి చేరుకుని అతన్ని మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## కరాటే బెల్ట్ గ్రేడ్ పరీక్షలు

**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని అమ్ముల భూషణ్ కరాటే అకాడమీలో 30 రోజులుగా కరా టే నేర్చుకున్న విద్యార్థులకు శనివారం వాసవీ ప్రైమరీ పాఠశాలలో బెల్ట్ గ్రేడ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 50మంది విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు తేజేంద్రసింగ్ భాటియా, పాఠశాల ప్రిన్సిపల్ సుహాసిని, కరాటే అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, చిరంజీవి, వంశీ, మృణాళిని, వినయ్కుమార్, నక్షత్ర పాల్గొన్నారు.





## ఎస్టీపీపీలో ఎస్టీ లైజన్ అధికారుల పర్యటన

**జైపూర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

జైపూర్ ఎస్టీపీపీలో శనివారం ఎస్టీ లైజన్ అధికారుల బృందం పర్యటించింది. ఎస్టీ చీఫ్ లైజన్ ఆఫీసర్, జీఎం ఇల్లందు కృష్ణయ్యకు ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం అడ్మిన్ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్టీపీపీలో చేపడుతున్న నియమాకాల్లో ప్రమోషన్ పాలసీలో రూల్‌ఆఫ్ రిజర్వేషన్ (ఆర్వోఆర్) అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్టీపీపీలో ఎస్టీ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ పంతులా, ఎస్టీపీపీ లైజన్ ఆఫీసర్ దేవేందర్, డీజీఎం పర్సనల్ అజ్మీరా తుకారాం, మోహన్, చంద్రమాణి పాల్గొన్నారు.

## బాసరలో భక్తుల రద్దీ

**ముథోల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చి దర్శనం కోసం బారులు తీరారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు అర్చకులతో అక్షరాభ్యాసం చేయించారు. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు తెలిపారు. కాగా, ఆలయంలో వివిధ అర్జిత సేవా టికెట్ల ద్వారా రూ.11 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి సుధాకర్రెడ్డి తెలిపారు.



# ఆకు కూరలతో.. ఆరోగ్యం!

## రోగ నిరోధక శక్తి పెంచే ఔషధాలు

పచ్చని ఆకుకూరలు చూడటానికి ఎంతో ముచ్చటగొలుపుతాయి.. వీటిని కూరల్లో ఆరగిస్తే కూడా మానవ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తాయి.. విటమిన్ల లోపం ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, గర్భిణులు ఇలా అందరూ ప్రతి రోజూ తాము తీసుకునే భోజనంలో ఆకు కూరగలను ఉండేలా చూసుకుంటే ఎంతో మేలు చేస్తాయంటున్నారు వైద్యులు.. ఏ ఆకు కూరలు ఎంత వరకు ఉపయోగ పడుతాయో తెలుసుకుందామా..!





### కరివేపకు..

సాధారణంగా వంటకాలలో వినియోగించే కరివేపాకు వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా క్యాన్సర్ నివారకంగా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో ఇబ్బందులు పడుతున్నవారికి కరివేపాకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో ప్రముఖ అవయవమైన కాలేయాన్ని ఉత్తేజపరచడంలో కరివేపాకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కరివేపాకును పొడిగా చేసుకుని మనం తినే ఆహారంలో తీసుకుంటే రక్తపోటును అదుపు చేసుకోవచ్చు.

### పాలకూర..



పాలకూర, తోటకూర, పుంటికూర వంటి ఆకు కూరల్లో పుష్కలంగా అన్ని రకాల బీ కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూరలు ముఖ్యంగా చర్మవ్యాధుల నిరోధానికి, రక్తహీనత కాకుండా తోడ్పడతాయి. అదేవిధంగా పలు ఆకు కూరలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.



### కొత్తమీర..

సర్వసాధారణంగావంటకంలో వినియోగించే కొత్తిమీర మనిషి ఆహారరుచిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. కొత్తిమీరను ఉపయోగించి చేసే కూరగాయ వంటకాలు నోటికి రుచిని కలిగిస్తాయి. అదేవిధంగా విరేచనాలతో బాధపడేవారు కొత్తిమీరను తింటే ఉపయోగంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కొత్తిమీర ప్రముఖపాత్ర పోషిస్తుంది.



### చేమకూర..

చేమకూర శరీరంలోని ఎటువంటి రాయినైనా కరిగించే గుణం ఉంటుంది. కిడ్నీ వ్యాధి ఉన్నవారు చేమకూర లేదా చామగడ్డతో తయారు చేసిన వంటకాలను అధిక మొత్తంలో తీసుకుంటే మంచిది. మూలవ్యాధికి ఈ కూర మంచి విరుగుడు. తరుచూ వాడితే మూల వ్యాధిని నివారించవచ్చును.





### పొన్నగంటి కూర..

పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల చేలో విరివిగా లభిస్తుంది. అన్ని ఆకు కూరల్లోకెల్ల ఇందులో అధిక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా కంటిచూపును మెరుగు పరుస్తుంది. శరీరానికి చలువనిస్తుంది. కడుపులో చేరిన తలవెంట్రుకలను సైతం నశింపజేస్తుంది. దీన్ని పొడికూర, పప్పు, వేపుడు మాదిరిగా వివిధ రకాలుగా వండి ఆరగించొచ్చు.

### చింతచిగురు..

చింత చిగురు ఇష్టపడని వారంటూ ఉండరు. చింత చిగురుతో తయారు చేసిన మాంసం, చికెన్ వంటకాలు భలే రుచిగా ఉంటాయి. చింత చిగురులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తశుద్ధితో పాటు కాలేయానికి పుష్టినిస్తుంది. అంతే కాకుండా పైత్యం, వికారాలు, మచ్చలను కూడా నివారిస్తుంది. ఉదయం అరకప్పు చింత చిగురు రసం తాగితే పచ్చకామెర్లు మాయం అవుతాయి. అలాగే లాలాజల గ్రంధిని ఉత్తేజపరుస్తుంది. నోటికి రుచిని అందిస్తుంది.





### పుదీన..

పుదీన సుగంధభరితమైంది. దీన్ని భుజించడం వల్ల మెదడుకు చురుకుదనంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పుదీన ఆకులను స్నానపు నీటిలో కలిపి స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.

### ముల్లంగి ఆకు..



ముల్లంగి అనేది ఆకు కూరకన్నా దుంపగా అధిక ప్రాధాన్యం పొందింది. ముల్లంగి ఆకును కూడా కూరగా వండుకుని తినవచ్చునేది మన ప్రాంతంలో అంతగా ప్రాచుర్యంలో లేదు. ముల్లంగి సర్వరోగ నివారణిగా పేర్కొంటారు. ముల్లంగి తినడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలభారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలం. విరేచనాలకు విరుగుడులా పనిచేస్తుంది. శరీర గాయాలకు మందుగా కూడా పనిచేస్తుంది.



### మెంతికూర..

మెంతికూర రక్తపోటుకు దివ్య ఔషధం, రక్తపోటు వ్యాధి ఉన్న వారు ఎక్కువగా మెంతి కూరను తీసుకోవాలని వైద్యులు సలహాలనిస్తున్నారు. ఇది రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది. ముల్లంగి, మెంతి కూర రెండు రంగరించి సేవిస్తే మూత్రాశయంలోని రాళ్లు సైతం కరిగిపోతాయి. డుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.



## అల్లు అర్జున్- అట్లీ సినిమాలో దీపికా..
## గ్లింప్స్ వీడియో అదిరిపోయింది!

పుష్ప2 తర్వాత అల్లు అర్జున్- అట్లీ కాంబోలో రాబోతున్న #AA22xA6 సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన మరో అప్డేట్ ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఇందులో అల్లు అర్జున్ (Allu Arjun) జోడీగా బాలీవుడ్ బ్యూటీ ఖ్వీన్ దీపికా పదుకొనే(Deepika Padukone) నటించనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు దీపికా ఇంట్రడక్షన్ వీడియోను షేర్ చేశారు. ఇందులో దీపికా సినిమాకు సంబంధించిన యాక్షన్ సీన్స్, స్టంట్స్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించింది. దీంతో ఈ సినిమాలో దీపికా రోల్ ఫుల్ యాక్షన్ మోడ్ లో ఉండబోతుందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. దీపికతో పాటు జాన్వీ, మృణాల్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం కానున్నారని టాక్. అయితే దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇంకా రావాల్సి ఉంది. ఇందులో బన్నీ మూడు డిఫరెంట్ రోల్స్ లో కనిపించనున్నారట. దీంతో ముగ్గురు హీరోయిన్లు బన్నీ జోడీగా మెరవనున్నట్లు సమాచారం. ఏదేమైనా అల్లు అర్జున్, దీపికా, అట్లీ లాంటి పవర్ ఫుల్ కాంబో కలిసి రావడం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తిని పెంచుతోంది.ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఈ చిత్ర షూటింగ్ 2025 ఆగస్టు నుంచి అక్టోబర్ మధ్యలో ప్రారంభం కానుంది. అత్యంత భారీ బడ్జెట్, విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. డైరెక్టర్ అట్లీ ఇటీవలే ముంబై బాంద్రాలోని మెహబూబా స్టూడియోస్ లో అల్లు అర్జున్ లుక్ టెస్ట్ నిర్వహించారు. బన్నీ పాత్ర కోసం అట్లీ డిఫరెంట్ లుక్స్ ట్రై చేసినట్లు సమాచారం . ఇందులో బన్నీని ఓ భిన్నమైన ఇమేజ్ తో పరిచయం చేయాలని అనుకుంటున్నారట అట్లీ.



## కొంటె చూపులతో
## మత్తెక్కిస్తూ

టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల.. గత ఏడాది ఓ ఊపు ఊపేసింది. వరుసగా ఆరేడు సినిమాలను లైన్‌లో పెట్టి దూసుకుపోయింది. హిట్ ఫ్లాపులతో సంబంధం లేకుండా బిజీ బిజీగా మారిపోయింది. ఇక ఈ ఏడాది కూడా పలు సినిమాలను లైన్‌లో పెట్టేసింది. ఇటీవలే నితిన్‌తో 'రాబిన్‌హుడ్' సినిమాలో నటించింది. ఇప్పుడు మరికొన్ని చిత్రాలతో బిజీ అయిపోయింది. ఇలా అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోకి బుల్లెట్‌లా వచ్చి రాకెట్ వేగంతో దూసుకుపోతుంది.దీంతో పాటు ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. తరచూ తన అందమైన ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ కుర్రకారుకు మత్తెక్కిస్తోంది. టాప్ మోడల్స్‌కి ఎక్కడా తీసిపోని అందం, డ్రెస్సింగ్ స్టైల్‌తో ఇంటర్నెట్‌ని ఓ ఊపు ఊపేస్తుంది. క్లీవేజ్, థైస్ షోతో కుర్రాళ్లను క్లీన్ బౌల్డ్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు తన ఇన్‌స్టాలో మరికొన్ని అందమైన ఫొటోలు షేర్ చేసింది. అందులో కిల్లింగ్ ఫోజులతో కుర్రాళ్ల మనసు కొల్ల గొట్టేసింది. కొంటె చూపులతో యువతకు గాలం వేసి అందాల రచ్చ చేసింది. హాట్ హాట్ ఫొటో షూట్లతో కుర్రాళ్లకు కునుకు లేకుండా చేస్తోంది. గోధుమ రంగు డ్రెస్‌లో.. గోల్డ్ కలర్ బ్యాంగిల్స్‌తో హొయలొలికించింది. కొంటె చూపులతో గాలమేసి మంత్రముగ్ధులను చేస్తోంది. ఇలా శ్రీలీల రోజు రోజుకూ గ్లామర్ డోస్ పెంచేస్తుంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



## మంచు విష్ణుకు
## బిగ్ షాక్

మంచు విష్ణు కన్నప్ప సినిమాకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఇప్పటికే మూవీ హార్డ్ డిస్క్ దొంగతనంతో నిర్మాతలు, మంచు విష్ణు ఆందోళన చెందుతుండగా.. ఇప్పుడు మరో చిక్కొచ్చి పడింది. ఈ సినిమాలోని కొన్ని పాత్రలపై బ్రాహ్మణ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఇటీవలే సినిమా నుంచి పిలక-గిలక అంటూ బ్రహ్మానందం, సప్తగిరి పాత్రలకు సంబంధించిన పోస్టర్ విడుదల చేయగా.. ఆ పాత్రలు బ్రాహ్మణులను అవహేళన చేసేలా ఉన్నాయని మండిపడుతున్నారు. పిలక, గిలక అనే పాత్రలతో మంచు కుటుంబం.. బ్రాహ్మణ సంస్కృతి, సంప్రదాయాలను అవమానిస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా మంచు ఫ్యామిలీ దేనికైనా రెడీ మూవీలో బ్రాహ్మణులను అవమానించారని, వెంటనే 'కన్నప్ప' లో పిలక-గిలక పాత్రలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని, బ్రాహ్మణ జాతిని కించపరిచే 'కన్నప్ప' సినిమాను బహిష్కరించాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు శ్రీధర్ కీలక ప్రకటన కూడా విడుదల చేయడం జరిగింది. త్వరలో జరగబోతే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఈ పాత్రలపై స్పష్టత ఇవ్వకపోతే.. కోర్టును ఆశ్రయించి సినిమాను అడ్డుకుంటామని హెచ్చరించారు. మరి దీనిపై మంచు విష్ణు, మోహన్ బాబు ఎలా స్పందిస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. పాత్రలను తొలగిస్తారా? లేదా సంజాయిషీ చెప్తారా? అనేది చూడాలి. ఇదిలా ఉంటే ఇప్పటికే ప్రసాద్ ల్యాబ్స్‌లో 'కన్నప్ప' ఫైనల్ కాపీ వీక్షించిన మంచు విష్ణు, మోహన్ బాబు సినిమా అవుట్ పుట్ పై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ తో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ గా రూపొందిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్, వంటి స్టార్ కాస్ట్ ప్రధాన పాత్రల్లో నటించారు.



## ఫుల్ మిస్టరీ గా
## 'శంభాలా' టీజర్

ఉగంధర్ ముని దర్శకత్వంలో ఆది హీరోగా తెరకెక్కిన లేటెస్ట్ మిస్టర్ థ్రిల్లర్ 'శంభాలా'. అయితే తాజాగా ఈమూవీ టీజర్ విడుదల చేశారు మేకర్స్. ఫుల్ సస్పెన్స్, మిస్టరీ ఎలిమెంట్స్ తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ విశ్వంలో అంతుచిక్కని ఎన్నో రహస్యాలు ఉన్నాయి.. వాటిని సైన్స్ వివరించలేనప్పుడు మూఢనమ్మకాలు అంటారు.. అనే వాయిస్ ఓవర్ తో టీజర్ పవర్ ఫుల్ గా ప్రారంభమైంది. ఆకాశం నుంచి ఓ వింత వస్తువు.. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో పడిపోవడంతో కథ మొదలవుతుంది. అప్పటి నుంచి ఆ గ్రామంలో భయంకరమైన, అంతుచిక్కని సంఘటనలు జరగడం టీజర్ లో సస్పెన్స్‌క్రియేట్ చేసింది. దీంతో పాటు టీజర్ లోని క్యారెక్టర్స్, టీజర్ కట్ ఆసక్తికరమైన మూడ్ ను సృష్టించాయి. ఆ వింత శక్తి నుంచి ప్రజలను కాపాడడానికి ఆది వస్తాడు. కానీ అప్పటికే ఆ చెడు శక్తి నియంత్రణలోకి వెళ్లిన గ్రామ ప్రజలు హీరో పైకి తిరగబడతారు. ఆది ఆ గ్రామాన్ని ఎలా కాపాడాడు? ఆ గ్రామాన్ని పీడిస్తున్న ఆ శక్తి ఏంటి? అనేది సినిమా కథగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఆది సాయికుమార్(aadi-saikumar) పాత్ర చాలా పవర్ ఫుల్ గా కనిపించింది. ఈ సినిమాతో మళ్ళీ కమ్ బ్యాక్ ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నబిమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవి వర్మ, మధునందన్, శివకార్తిక్, శైలజ ప్రియ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.









## ఉమ్మడి జిల్లాలో ప్రజ్వరిల్లిన భక్తి ప్రభ

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

- ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- శక్తి మేరకు పేదలకు ఖుర్బానీ..
- బక్రీద్ విశిష్టతను తెలియజేసిన మత పెద్దలు
- పోలీసుల పటిష్ట బందోబస్తు

**ఆదిలాబాద్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండగను శనివారం ఆదిలాబాద్‌లో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లింలు శనివారం వేకువజామున లేచి కొత్త దుస్తులు ధరించి స్థానిక ఈద్గాతో పాటు ఆయా ప్రాంతాల్లోని మసీదులకు చేరుకున్నారు. నమాజ్ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రీద్ ప్రాముఖ్యతను ముస్లిం మత పెద్దలు తెలియజేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**పటిష్ట బందోబస్తు : ఎస్పీ అఖిల్ మహాజన్..**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బక్రీద్ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రదేశాల్లో, మసీదుల వద్ద పికెట్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఈద్ ప్రార్థనలు పూర్తైనట్లు వెల్లడించారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ఈద్ నమాజ్ అనంతరం ముస్లింలకు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, మైనార్టీ నేతలు జహీర్ రంజానీ,సాజిద్ ఖాన్,యూనిస్ అక్బానీ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. బోథ్ మండల కేంద్రంలోని కంద్రే వాగు బ్రిడ్జ్ దగ్గర ఉన్న ఈద్గా వద్ద శనివారం ఉదయం ముస్లింలు అతి పవిత్రంగా భావించే బక్రీద్ పండుగను ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా బోథ్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పోటిష్ట బందోబస్తు నిర్వహించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో శనివారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. బెజ్జూరు మండల కేంద్రంలో ఈదుగా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. మండలంలోని బెజ్జూరు, ఎల్కపల్లి, గోల్కొండ,మార్తిడి, కుకుడా గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మసీదుల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా బందోబస్తు చేపట్టాలని జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలోని పలు మసీదుల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజంతో కలిసి పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

**త్యాగానికి ప్రతీక బక్రీద్...**

**నిర్మల్ :** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను శనివారం జిల్లా వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు సందేశం వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మిత్రులు, బంధువులకు కుర్బానీ అందించారు. జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద వివిధ పార్టీల నాయకులు ముస్లింలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును ఎస్పీ జానకీ షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేశ్ మీనా, పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు.

**భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు..**

**బెల్లంపల్లి :** భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అశోక్ నగర్ ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ముస్లిం సోదరులంతా అశోక్‌నగర్ ఈద్గా వద్దకు ఉదయం 9 గంటలకు చేరుకున్నారు. వందలాదిమంది ముస్లిం సోదరులు పిల్లాపాపలతో సామూహిక ప్రార్థనల కోసం తరలి వెళ్లారు. ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు తావు లేకుండా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఈద్గా వద్ద బందోబస్తును నిర్వహించారు. సామూహిక ప్రార్థనలు ముగిసే వరకు ఏసీపీ రవికుమార్ ఈద్గా వద్ద ప్రత్యక్షంగా ఉండి బందోబస్తును పర్యవేక్షించారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామూహిక ప్రార్థనలకు విఘాతం కలగకుండా పోలీసులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. అశోక్ నగర్ ఈద్గా వైపు రహదారిలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. బెల్లంపల్లిలో ప్రశాంతంగా బక్రీదు పర్వదిన వేడుకలు ముగిసాయి.

**భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు...**

**మందమర్రి :** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగ వేడుకలు పట్టణం, మండలంలో ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని అస్ర మజీద్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ... బక్రీద్ పండుగ ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైందని త్యాగానికి, సేవకి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటని పేర్కొన్నారు. రంజాన్ పండుగ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటని తెలిపారు. బక్రీద్ త్యాగ స్ఫూర్తి, అత్యున్నత భక్తికి ప్రతీక అని, ఇస్లాంలో బక్రీద్ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, పేదలకు సహాయం చేసే స్ఫూర్తిని బక్రీద్ పండుగ సూచిస్తుందని తెలిపారు. భక్తి, త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని, తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు. శాంతి, సహనం, దయ, కరుణ, ప్రేమ, ఐకమత్యం, మానవత్వానికి బక్రీద్ పండుగ ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని అస్ర మజీద్ కమిటీ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.




- కేబినెట్ విస్తరణకు లైన్ క్లియర్
- విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్
- రాజ్‌భవన్‌లో కొత్త మంత్రుల ప్రమాణం
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌కు కేబినెట్‌లో చోటు
- ప్రేంసాగర్ రావు, వినోద్‌కు దక్కని స్థానం
- నేడు ప్రమాణ స్వీకారం..
- చెన్నూర్ నుంచి మూడో వ్యక్తిగా వివేక్
- సంబరాలు జరుపుకున్న వివేక్ అభిమానులు..

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నుంచి గెలిచిన వారిని మంత్రి పదవులు వరిస్తున్నాయి. గతంలో బోడ జనార్ధన్, గడ్డం వినోద్ మంత్రులుగా పనిచేశారు. తాజాగా గడ్డం వివేక్ వెంకటస్వామికి ఛాన్స్ దక్కింది. 1999 నుంచి 2004 వరకు అప్పటి ఎమ్మెల్యే బోడ జనార్దన్ చంద్రబాబు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. తర్వాత 2004 నుంచి 2009 వరకు ప్రస్తుత బెల్లంపల్లి, ఎమ్మెల్యే నాటి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వైఎస్.రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా వివేక్‌కు కూడా కేబినెట్ బెర్త్ ఖరారైంది. దీంతో చెన్నూర్‌ను మూడోసారి మంత్రి పదవి వరించనుంది. ఉమ్మడి జిల్లాకు ఎట్టకేలకు మంత్రి పదవి దక్కింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. మంత్రి పదవి కోసం మొదటి నుంచి కొనసాగుతున్న పీట ముడివీడింది. ఉమ్మడి జిల్లాకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఏడాదిన్నరగా తర్జనభర్జనలు కొనసాగగా ఆదివారం కేబినెట్ విస్తరణకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మాల సామాజిక వర్గం నుంచి చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్, మాదిగ సామాజికవర్గం కోటాలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరికి కేబినెట్ బెర్తులు ఖరారు అయినట్లు తెలిసింది.

**ముగ్గురి మధ్య పోటీ..**

జిల్లా నుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పోటీ పడ్డారు. గాంధీభవన్ నుంచి ఢిల్లీ వరకు పీసీసీ స్థాయి నుంచి ఏఐసీసీ అధిష్టానం దాకా ముగ్గురూ ఎవరి స్థాయిలో వారు లాబీయింగ్ చేసుకున్నారు. చివరకు అధిష్టానం వివేక్‌నే ఖరారు చేసింది. దీంతో ప్రేంసాగర్, వినోద్ కంగుతిన్నారు. అనుచరులు సైతం ఊహించని షాక్‌కు గురయ్యారు. కొద్ది రోజులుగా తమ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఖాయమన్న నమ్మకంతో ఉన్నారు. వివేక్ పదవీ రావడం వారికి మింగుడు పడటం లేదు. మరోవైపు చెన్నూర్ ఎమ్మెల్యే వర్గీయులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదీ వివేక్ రాజకీయ ప్రస్థానం..**

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం వెంకటస్వామి తనయుడైన వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీగా రాజకీయ జీవితం ప్రారంభించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో పనిచేసి, తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. చెన్నూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఎట్టకేలకు మంత్రి పదవి సాధించారు. ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఒక దశలో ఆయనకు పదవీ వస్తుందా, రాదా? అనే ఊహాగానాలు వచ్చాయి. అధిష్టానం తొలి విడతలోనే పదవీ ఇస్తున్నట్లుగా ఒకింత ప్రచారం జరిగినా సమీకరణల నేపథ్యంలో సాధ్యం కాలేదు. గతంలో పదవి రాకపోయినా, సామాజిక సమీకరణలు, రాజకీయ పట్టుదలతో అధిష్టానం ఆమోదం పొంది, తన పంతం నెగ్గించుకున్నారు. మరో వైపు జిల్లా నుంచే తన సోదరుడు వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సైతం ప్రయత్నాలు తీవ్రంగా చేశారు. అయితే సామాజిక, రాజకీయ కోణాలను లెక్కలోకి తీసుకుని అధిష్టానం వివేక్ పేరు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

# పులులు వద్దు - ప్రాణాలే ముద్దు

- పులులు వద్దు-ప్రాణాలే ముద్దు..
- టైగర్ జోన్ పేరిట అడవుల నుంచి వెళ్లగొట్టే కుట్ర
- కన్జర్వేషన్ రిజర్వ్ ప్రకటన వెనక్కి తీసుకోవాలి
- జీవో 49 రద్దుకు కదం తొక్కిన ఆదివాసీలు
- జిల్లా కేంద్రంలో ఆదివాసీల భారీ ర్యాలీ





**ఆసిఫాబాద్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల హక్కులను కాలరాసేలా అటవీ ప్రాంతం నుండి వారిని వెళ్లగొట్టేలా పులుల రక్షణ కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ 49 రద్దు చేయాలంటూ పులులు వద్దు ప్రాణాలే ముద్దు అనే నినాదంతో తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసనకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లాకు చెందిన నాయకులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు మద్దతు తెలిపారు. పులులు వద్దని ప్రాణాలు ముద్దని ఆదివాసి సంఘం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఆదివాసీల ర్యాలీలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్స పోచయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక విజయ్, ఎమ్మెల్యే కోవలక్ష్మి, బీఆర్ఎస్ సిర్పూర్ ఇంచార్జ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పలు పాల్గొని పులులు వద్దని ఆదివాసీల ప్రాణాలే ముద్దని నినాదాలు చేశారు. ఆదివాసుల గొంతు కోసేలా ఉన్న జీవోను రద్దు చేయకుంటే ఉద్యమం తప్పదని జిల్లా అధ్యక్షుడు విజయ్ అన్నారు. గత నెల 30న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించి జారీ చేసిన జీవో 49 ను ఉపసంహరించుకోవాలని తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. టైగర్ జోన్ పేరిట ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నాల్ని అడ్డుకుంటామని, దశాబ్దాలుగా అడవిని నమ్ముకుని బతుకుతున్న ఆదివాసీలకు అన్యాయం చేస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అడవులను కాపాడడం, పులులను సంరక్షించడం పేరిట ప్రభుత్వం అటవీ శాఖ చేస్తున్న కుటిల ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాల ప్రజల మీద అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసు కుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలంతా ఏకం అవుతున్నారన్నారు. జీవో నంబర్ 49 రద్దు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఉద్యమం చేస్తామన్నారు. ముందుగా కుమ్రంభీం,అంబేద్కర్ విగ్రహా నికి నివాళి అర్పించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.



## శిథిల భవనాల కూల్చి వేతకు చర్యలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. కూల్చివేతకు అనుమతులు తీసుకున్నప్పటికీ, ఇటీవల వర్షాల కారణంగా ఆలస్యమైందన్నారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారని, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ప్రమాదం లేకుండా క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల శిథిల భవనాల కూల్చివేతకు రోడ్లు, భవనాల శాఖ నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని తక్షణమే కూల్చివేత ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భద్రతా యుత వాతావరణంలో చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**సిరికొండ, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఉపాధ్యాయులు సంజీవ్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో మండలంలోని కోసు పటేల్ గూడలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, రాగిజావ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమరం రావుజి, కుమరం యాదవ్ రావ్, కుమరం జంగు బాపు, వాగు కోసే రామ్, లక్ష్మణ్, కేశవ్ రావ్, లింబరావ్ పెందుర్ చందు జంగు, మారుతి శివ కుమార్, రమేష్, సూర్య బాన్, శత్రుఘన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**ఆదిలాబాద్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
వర్ష కాలంలో రైతులు తమ వ్యవసాయ క్షేత్రానికి (చేను)లకు వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇందులో భాగంగా శనివారం జైనథ్ గ్రామం నుండి చేనులకు పోవడానికి రూ.28 లక్షల నిధులతో సుమారు 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... విడతలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షాకాలం సైతం చేనులకు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇప్పటికే ఒక ప్రణాళిక రూపొందించామని అన్నారు.

చేనులకు రోడ్లు వేసే సమయంలో ఇరుకుగా ఉన్న మార్గం ఉన్న చోట రైతులు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, ప్రతాప్ యాదవ్, రాకేష్ రెడ్డి, లక్ష్మణ్, రమేష్ రెడ్డి, అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్ని ఘటనపై విచారణ చేపట్టాలి

**కుభీర్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజకవర్గంలోని శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను వెంటనే తొలగించాలని వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. కుభీర్ మండలంలోని అంతర్నిలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటనపై ప్రభుత్వం విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పీ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఏరియాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత చిన్నారులను పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంతర్ని ఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. బాధ్యులైన డీఈవోను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరం సందర్భంగా బడిబాటను ప్రారంభించగా అంతర్నిలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం కూలిపోయింది అన్నారు. అందులో ఆడుకుంటున్న బాలురు గాయాల పాలు కావడం దురదృష్టకరమన్నారు. ఇటువంటి పాఠశాల భవనాలను అధికారులు ముందస్తుగా గుర్తించకపోవడం ప్రభుత్వ వైఫల్యమే అని విమర్శించారు. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవసరమైన చోట నూతన భవనాలను నిర్మాణం చేపట్టి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య రక్షణ కల్పించాలన్నారు.



## ఇరాక్ పంపిస్తానని సబ్ ఏజెంట్ మోసం

**నిర్మల్, జూన్ 7 (ప్రభాత సమాచారం)**
ఇరాక్ పంపిస్తానని చెప్పి దుబాయికి పంపి సబ్ ఏజెంట్ మోసం చేయడంతో జిల్లావాసి తంటాలు పడుతున్నాడు. సోన్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన కిష్టపురం లస్మన్న (42) గత కొన్నేళ్లుగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్నాడు. గతేడాది స్వగ్రామానికి తిరిగివచ్చి మెరుగైన ఉపాధికోసం ఇరాక్ వెళ్లాలని గతేడాది నవంబర్లో గ్రామానికి చెందిన ఓ మధ్యవర్తికి రూ.2 లక్షలు ఇచ్చి వీసా కోసం ప్రయత్నించాడు. సదరు వ్యక్తి నిజామాబాద్ జిల్లా చాకిర్యాలకు చెంది న ఓ సబ్ఏజెంట్ ద్వారా ఇరాక్ పంపేందుకు ఏర్పా టు చేశాడు. సబ్ ఏజెంట్ దుబాయ్ లోని పవర్ రి క్రూట్మెంట్ ఎల్.ఎల్.సీ



లేబర్ సప్లై కంపెనీకి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లేబర్ వీసా అంటగట్టి దుబాయ్ పంపాడు. ఇరాక్ పంపడానికి కొంత టైం పడుతుందని చెప్పగా చేసేదేమి లేక లస్మన్న కొన్నినెలల క్రితం దుబాయ్ వెళ్లి కార్మికుడిగా పని చేస్తున్నాడు. తక్కువ వేతనంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని కుటుంబీకులకు తెలిపాడు. భార్య లక్ష్మి సదరు సబ్ ఏజెంట్ ఇంటికి వెళ్లి నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడు. మీ ఇష్టం వచ్చింది చేసుకోండి అనడంతో మోసపోయామని గుర్తించిన లస్మన్న కుటుంబీకులు శనివారం నిర్మల్లో ఎన్ఆర్ అడ్వైజరీ బోర్డు రాష్ట్ర కమిటీ సభ్యుడు స్వదేశ్ పరికిపండ్లను కలిసి విన్నవించారు. భర్త లస్మన్నను స్వగ్రామానికి తీసుకురావాలని వినతిపత్రం అందజేశారు.